Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

THE

Voice of Anti Corruption

హైదరాబాద్

11-10-2024

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:13

సంచిక: 339

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కొండా సురేఖకు సమన్లు!

**నాగార్జున కేసులో విచారణకు రావాలి**

**23న వచ్చి వివరణ ఇవ్వాలి: నాంపల్లి కోర్టు**

**సురేఖపై కేటీఆర్ క్రిమినల్ పరువునష్టం దావా**

**వ్యక్తిత్వ హననానికి ప్రయత్నించారని ఫిర్యాదు**

హైదరాబాద్, అక్టోబరు 10 : మంత్రి కొండా సురేఖపై సినీ హీరో అక్కినేని నాగార్జున వేసిన క్రిమినల్ పరువు నష్టం దావా కేసులో ఆమెకు న్యాయస్థానం సమన్లు ఇచ్చింది. గురువారం నాంపల్లిలోని ప్రత్యేక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఎక్సైజ్ కోర్టులో రెండో సాక్షి మెట్ల వెంకటేశ్వర్ కొండా సురేఖ వ్యాఖ్యలకు సంబంధించి వాంగ్మూలం ఇచ్చారు. అంతకుముందు నాగార్జున, సుప్రియ ఇచ్చిన వాంగ్మూలాలను కూడా పరిశీలించిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖను ఈ నెల 23న కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను 23వ తేదీకి వాయిదా వేసింది. మరో వైపు ఇవే వ్యాఖ్యలకు సంబంధించి కొండా సురేఖపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాంపల్లి కోర్టులో గురువారం క్రిమినల్ పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశముంది. సినీ నటులు నాగ చైతన్య, సమంత విడాకులకు తానే కారణమంటూ సురేఖ చేసిన వ్యాఖ్యలు తన వ్యక్తిగత ప్రతిష్ఠకు నష్టం చేకూర్చాయని కేటీఆర్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పని చేసిన తనపై సురేఖ నిరాధారమైన విమర్శలు చేసి

(మిగతా 2వ పేజీలో)

# టాటాకు వీడ్కోలు

**ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా అంత్యక్రియలు.. 21 సార్లు తుపాకులు పేల్చి పోలీసుల గౌరవ వందనం**

**అమిత్ షా, చంద్రబాబు, పవార్, సచిన్,అంబానీ, బిర్లా తదితరుల నివాళి**

**వేలాదిగా తరలివచ్చిన సామాన్యులు.. హిందు, ముస్లిం, క్రైస్తవ, సిక్కు గురువుల ప్రార్థనలు**

**పార్శీ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కారాలు.. ఒక రోజు సంతాప దినప్రకటించిన 6 రాష్ట్రాల ప్రభుత్వాలు**





ముంబై, అక్టోబరు 10: ప్రజలు మెచ్చిన దిగ్గజ పారిశ్రామికవేత్త.. టాటా గ్రూప్ గౌరవ అధ్యక్షుడు.. రతన్ టాటా అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ లాంఛనాలతో, ముంబైలోని వర్లీ దహనవాటికలో జరిగాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరో మంత్రి పియూష్ గోయల్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, ఏపీ సీఎం చంద్రబాబు సహా ఎందరో ప్రముఖులు అంత్యక్రియలకు హాజరై రతన్ టాటాకు నివాళులర్పించారు. తన దాతృత్వ గుణంతో అందరి మన్ననలూ చూరగొన్న ఆ వితరణశీలికి యావద్దేశంకన్నీటితో అంజలి ఘటించింది. మహారాష్ట్ర, ఝార?ండ్, గుజరాత్ సహా ఆరు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయన మృతికి నివాళిగా ఒకరోజు సంతాపదినంగా ప్రకటించాయి. అధికారిక కార్యక్రమాలను సైతం రద్దు చేశాయి. ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచిన రతన్ టాటా భౌతికకాయానికి.. నాసేసలార్లు (అంతిమ సంస్కారాలకు సంబంధించిన క్రియలు చేయించేవారు) గురువారం ఉదయాన్నే స్నానం చేయించి, తెల్లటి సుద్రేహ్ (అంగీ), నడుము చుట్టూ 'కుస్తీ (పార్శీలు పవిత్రంగా భావించే తాడు)' ధరింపజేశారు. పార్శీ పురోహితులు కొంతసేపు ప్రార్థనలు చేశారు. టాటా కుటుంబసభ్యులంతా ఆయనకు తుదినివాళులర్పించారు. ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ సహా కొందరు ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు.



## 'స్టేట్' మారాల్సిందే!

**కేటాయించిన కేడర్ స్టేట్‌లోనే పనిచేయాలి**

**ఏపీ, తెలంగాణ ఐఏఎస్, ఐపీఎసలకు డీవోపీటీ ఆదేశం**

**ఏపీకి రానున్న ఐదుగురు ఐఏఎస్, ఇద్దరు ఐపీఎసలు**

**ఏపీ నుంచి ముగ్గురు ఐఏఎసలు తెలంగాణకు**

**ఈనెల 16వ తేదీలోపు రిపోర్ట్ చేయాల్సిందే**

అమరావతి, అక్టోబరు 10 : ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు ఐఏఎస్, ఐపీఎసలకు కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వ శాఖ (డీవోపీటీ) షాక్ ఇచ్చింది. రాష్ట్ర విభజన సమయంలో కేటాయించిన రాష్ట్రంలోనే పనిచేయాలని, పక్క రాష్ట్రంలో విధులు కుదరదని తేల్చి చెప్పింది. ఈనెల 16వ తేదీలోపు తమ సొంత కేడర్ రాష్ట్రంలో చేరిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం... ఏపీ కేడర్‌కు కేటాయించినప్పటికీ తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ.. ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్త్ ఏపీకి వచ్చేయనున్నారు. అలాగే... విభజన సమయంలో తెలంగాణకు కేటాయించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న ఐఏఎసలు కె.సృజన, సీహెచ్ హరికిరణ్, శివశంకర్ లోతేటి ఏపీ నుంచి వెళ్లిపోనున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆలిండియా సర్వీసు అధికారులను ఇరురాష్ట్రాలకు కేటాయించారు. అయితే... ఏపీకేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు తెలంగాణలో, తెలంగాణ కేడర్‌కు కేటాయించిన అధికారులు కొందరు ఏపీలో కొనసాగుతూ వచ్చారు. 'క్యాట్' నుంచి స్టే తెచ్చుకున్నామన్న ఒకే ఒక్క కారణం చూపించి పదేళ్లకుపైగా పొరుగు రాష్ట్రాల్లో కొనసాగుతూ వస్తున్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ విషయంపై దృష్టి సారించలేదు. ఆ తర్వాత ముఖ్యమంత్రులుగా ఉన్న జగన్, కేసీఆర్ కూడా అలాగే వదిలేశారు. అయితే... క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ

(మిగతా 2వ పేజీలో)



**అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన**

**బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కారు**

**కూల్చివేతలతో ప్రజల్లో భయాందోళనలు: కిషన్‌రెడ్డి**



**అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్**



# ఆదాయం లీకేజీని అరికట్టండి!

ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు

ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి

పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి

స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం

శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి

అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని

(మిగతా 2వ పేజీలో)



## పట్నం వదిలి.. పల్లెబాట

**చౌటుప్పల్‌లో హైదరాబాద్ విజయవాడ**

**జాతీయరహదారిపై బారులు తీరిన వాహనాలు**

**జాతీయ రహదారిపై వాహనాల రద్దీ**

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 10: సద్దుల బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు గురువారం పట్టణం నుంచి పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుంచి ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు వివిధ వాహనాలలో సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. విజయదశమి పండుగకు ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరి వెళు తుండటంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి సందడిగా మారింది. వందలాది వాహనాలు జాతీయరహదారి గుంగా బారులుతీరి వెళ్లాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో ప్రజలు

(మిగతా 2వ పేజీలో)

# విశాఖ ఉక్కుకు సాయం మరింత జాప్యం!

కేంద్రం 'రివైవల్' డిసెంబరులోనే

రూ.7,500 కోట్ల అప్పులను నిరర్థక ఆస్తులుగా ప్రకటించే అవకాశం

సెయిల్‌లో విలీనానికి సంఘాల పట్టు

విశాఖపట్నం స్టీల్‌ప్లాంటు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. రోజువారీ కార్యకలాపాలకు కూడా నిధులు లేని పరిస్థితి ఏర్పడింది. జీతాలు సైతం సగమే చెల్లిస్తు న్నారు. రోజుకు 21 వేల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాల్సిన ప్లాంటులో ఇప్పుడు 4వేల టన్నులకు మించి ఉత్పత్తి జరగడం లేదు. దీనివల్ల స్థిరవ్యయాలు భారంగా మారి ప్లాంటు నెత్తిన అప్పుల భారం పెరిగిపోతోంది. నిర్వహణ మూలధనం సమకూర్చాలని, ముడి పదార్థాలైన ఐరన్ ఓర్, కోకింగ్ కోల్ అందించాలని ఉద్యోగ, కార్మిక సంఘాలు చాలాకాలం నుంచి డిమాండ్ చేస్తున్నాయి.లేదంటే సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.



# టాటాకు వీడ్కోలు



నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్‌సీపీ) ప్రాంగణానికి తరలించారు. ఉదయం 10.30 గంటల నుంచి ఆయన పార్థివ దేహాన్ని ప్రజల సందర్శనార్థం అక్కడ ఉంచారు. హిందు, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, పార్శీ మతగురువులు పక్కపక్కనే నిలబడి.. భుజంభుజం కలిపి.. ఆయన ఆత్మశాంతి కోసం ప్రార్థనలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ తన కుటుంబంతో సహా విచ్చేసి రతన్‌టాటాకు అంజలి ఘటించారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్, ఆదిత్యబిర్లా గ్రూపు అధిపతి కుమార్ మంగళం బిర్లా, సీనియర్ బ్యాంకర్ దీపక్ పరేఖ్, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియ శూలె, ఎంఎన్ఎస చీఫ్ రాజ్ ఠాక్రే తదితర రాజకీయ, వ్యాపార ప్రముఖులు టాటా భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన్ను తమ రోల్‌మోడల్‌గా భావించే ప్రజలు వేలాదిగా తరలివచ్చి, పొడుగాటి క్యూలైన్లలో నిలబడి, నిరీక్షించి.. జాతీయ పతాకంలో చుట్టి ఉన్న రతన్ టాటాను చివరిసారి చూసుకుని కన్నీటి నివాళులర్పించారు. జనం పోటెత్తి ఒకదశలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనడంతో పోలీసులు పరిస్థితిని చక్కదిద్దడానికి తమ లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. సాయంత్రం 3.55 గంటల అనంతరం రతన్ టాటా పార్థివదేహాన్ని.. అక్కడికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న వర్లీ ఎలక్ట్రిక్ క్రిమెటోరియానికి తరలిస్తుండగా దారిపొడుగునా ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు.

# పోలవరానికి తొలిసారి అడ్వాన్సు!

**రూ.2,424.46 కోట్లు ముందస్తుగా విడుదల చేసిన కేంద్రం**

**రాష్ట్రానికి జలశక్తి శాఖ సమాచారం ఇందులో రీయింబర్స్‌మెంట్ 76 కోట్లు**

**మిగతా 2,348 కోట్లు మొదటి విడత అడ్వాన్సు!**

**డయాఫ్రం వాల్ నిర్మాణానికి ఇక నిధుల ఇబ్బంది లేదు**

**నవంబరు నుంచి శరవేగంగా పనులు వాల్ వ్యయం రూ.990 కోట్లు**



అమరావతి, అక్టోబరు 10 : పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాక తొలిసారి కేంద్రం ముందస్తుగా నిధులు విడుదల చేసింది. వచ్చే నెల నుంచి కీలక నిర్మాణ పనులను ప్రారంభించనున్న తరుణంలో రాష్ట్రానికి రూ.2,424.463 కోట్లు అడ్వాన్సుగా ఇవ్వాలని కేంద్ర జలశక్తి శాఖ నిర్ణయించింది. సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) కింద 8000 కంటింజెన్సీ ఫండ్, 00 కంటెంజెన్సీ ఫండ్, 201 అప్రాప్రియేషన్స్ ఫ్రమ్ ది కన్సాలిడేటెడ్ ఫండ్, 00 డిఫాల్ట్ ఖాతాల్లో ఈ నిధులను జమచేయాలని బుధవారం తన అకౌంట్స్ విభాగానికి ఆదేశాలిచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు చేపట్టిన పనులకు గాను రూ.76.463 కోట్లను రీయింబర్స్‌మెంట్ కింద.. వచ్చే ఏడాది మార్చి 31 దాకా నిర్మాణ పనులు చేపట్టేందుకు రూ.2,348 కోట్లను అడ్వాన్సుగా విడుదల చేసింది. వాస్తవానికి ఇలా అడ్వాన్సుగా నిధులు ఇచ్చే విధానం కేంద్రానికి లేదు. రాష్ట్రప్రభుత్వం తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి బిల్లులు పెడితే పరిశీలించి రీయింబర్స్ చేస్తుంటుంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ముందస్తుగా నిధులివ్వాలని సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని అభ్యర్థించడంతో తొలిసారిగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం అడ్వాన్సు రూపంలో నిధులు మంజూరు చేసింది. వాస్తవానికి పోలవరం తొలి దశ పనులకు, భూ సేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలకు రూ.12,567 కోట్లు కావాలని జలశక్తి శాఖను రాష్ట్రం కోరింది. ఈ ప్రతిపాదనను పరిశీలించిన ఈ శాఖ ఆ మొత్తం విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖకు సిఫారసు చేసింది. ఈ సిఫారసులను ఈ ఏడాది మే నెలలో కేంద్ర కేబినెట్ ఆమోదానికి ఆర్థిక శాఖ పంపింది. కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఈ మొత్తంలో ఈ ఆర్థిక సంవత్సరంలో వచ్చే మార్చి నెలాఖరు వరకు ఖర్చుచేయడానికి 7,218.68 కోట్లను ముందుగా విడుదల చేయాలని రాష్ట్రం కోరింది. సదరు ప్రతిపాదనలను పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) మదింపు చేసి.. ఏకంగా రూ.2,276.76 కోట్లకు కోత వేసింది. 4,941.92 కోట్లకు మాత్రమే ఆమోదిస్తూ గత నెల 30వ తేదీన జలశక్తి శాఖకు పంపింది. ఇందులో ఇప్పుడు రూ.2,424.463 కోట్లను ఆ శాఖ తొలివిడతగా విడుదల చేసింది. ఇక నవంబరు నుంచి ప్రారంభించే డయాఫ్రం వాల్ పనులకు నిధుల కొరత ఉండదని జల వనరుల శాఖ హర్షం వ్యక్తం చేస్తోంది. అడ్వాన్సుగా ఇచ్చిన రూ.2,348 కోట్లలో రూ.990 కోట్లు వాల్‌కు ఖర్చుచేయాలని భావిస్తోంది. కాగా.. పోలవరానికి విడుదల చేసే నిధుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాలని జలశక్తి శాఖ రాష్ట్రాన్ని ఇప్పటికే ఆదేశించింది. కేంద్ర ప్రాయోజిత పథకం కింద పోలవరాన్ని నిర్మిస్తున్నందున ప్రత్యేక అకౌంట్‌ను ప్రారంభించేందుకు సీఎసపీ నంబర్‌ను పంపాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఆ నంబర్‌ను పంపగానే ప్రత్యేక ఖాతా తెరవనుంది.

# గురుద్వారా, ఆలయాన్ని కూల్చనివ్వకండి

**మూసీ రివర్‌బెడ్‌లో ఉన్నాయంటూ మార్కింగ్ అక్రమం**

**హైడ్రా, అధికారుల తీరు సరికాదు..హైకోర్టులో పిటిషన్**



హైదరాబాద్, అక్టోబరు 10 : గురుద్వారా, హనుమాన్ ఆలయంతో పాటు పలు ఇళ్లను కూల్చకుండా హైడ్రాను అడ్డుకోవాలంటూ హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని పేట్లబుర్జు వద్ద ఉన్న బాబా మెహర్ దాస్‌జీ గురుద్వారా, హనుమాన్ ఆలయంతోపాటు పలు ఇళ్లను కూల్చకుండా అడ్డుకోవాలని కోరుతూ గురుద్వారా, ఆలయం కేర్‌టేకర్ మహేందర్‌సింగ్ దాస్ సహా మరో 15 మంది ఈ పిటిషన్ దాఖలు చేశారు. మూసీ రివర్‌బెడ్, బఫర్‌జోన్‌లో ఉన్నాయని పేర్కొంటూ నిజాం కాలం నుంచి ఉన్న గురుద్వారా, ఆలయానికి 'ఆర్‌బీ-ఎక్స్' అని మార్కింగ్ చేసి కూల్చేస్తామని బెదిరిస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. అప్పటి నిజాం కేటాయించిన 4.20 ఎకరాల్లో గురుద్వారా కొనసాగుతోందని.. దశాబ్దాలుగా ఇది ఉందని తెలిపారు. అలాగే పేట్లబుర్జు పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ సమీపంలో ఉన్న పట్టాభూముల్లోని ఇళ్లను సైతం కూల్చడానికి మునిసిపల్, రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతానికి ఉన్న చారిత్రక నేపథ్యాన్ని, గుర్తింపును అర్థం చేసుకుని గత ప్రభుత్వాలు రివర్‌బెడ్ బయటే ఉన్నట్లు ధ్రువీకరించాయన్నారు. 90 ఏళ్ల నుంచి పేట్లబుర్జు వద్ద ఇళ్లు ఉన్నాయని.. ఇప్పుడు రివర్‌బెడ్‌లో ఉన్నాయని చెప్పి, మార్కింగ్ చేయడం అక్రమమని పేర్కొన్నారు. మూసీ రివర్ పాత రికార్డులను కోర్టుకు సమర్పించేలా ఆదేశించాలని కోరారు. కాగా, ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.



# దసరాకు సొంతూళ్లకు పయనం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 : దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్‌లో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. గురువారం రాత్రి 10 గంటల వరకు వెయ్యికిపైగా ప్రత్యేక బస్సులు తెలంగాణ, ఏపీ జిల్లాలకు తరలి వె ళ్లాయని అధికారులు తెలిపారు. సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికులు హైదరాబాద్‌కు తిరిగి వచ్చేందుకు వీలుగా అక్టోబరు 13, 14వ తేదీల వరకు ఈ బస్సులు నడపనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం చార్జీలు పెంచడంపై ప్రయాణికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు దసరా, దీపావళి పండగల సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం వేర్వేరు ప్రాంతాల నుంచి 1,400 ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. అక్టోబరు 1 నుంచి నవంబరు 30 వరకు వేర్వేరు తేదీల్లో ఈ రైళ్లు నడుస్తాయన్నారు. స్టేషన్లలో అదనపు బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# బెంగళూరు చెరువులు బాగుపడిందెలా?

**పొరుగు రాష్ట్రానికి వెళ్లి పరిశీలించనున్న హైడ్రా**

**35 నీటి వనరుల పునరుద్ధరణ విధానంపై ఆరా**

**లేక్ మ్యాన్ మల్లిగవాడ్‌తో రంగనాథ్ సమావేశం**



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 : మురుగుతో నిండిపోయిన, అసలు నీళ్లే లేని చెరువులను మంచి నీటి వనరులుగా ఎలా తీర్చిదిద్దారు? అని బెంగళూరుకు చెందిన లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ అడిగి తెలుసుకున్నారు. గురువారం ఆయనతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. బెంగళూరులో స్వల్ప ఖర్చుతో 35 చెరువులను బాగు చేసిన తీరును ఆనంద్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి స్వచ్ఛమైన నీరు చేరే ఏర్పాట్లు, మురుగు కాల్వల నుంచే శుద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించి.. చెరువులోకి చేరే వరకు మూడు, నాలుగు దశల్లో నీరు ఉంచి శుద్ధి చేసిన తీరుపై హైడ్రా దృష్టిసారిస్తోందని రంగనాథ్ తెలిపారు. మురుగు కాల్వలకు ఇరువైపులా మొక్కలు నాటడం, చెరువుకు చేరేలోపే కొంత శుద్ధి అయ్యేలా చేయడంపై అధ్యయనం చేస్తామన్నారు. బెంగళూరు వెళ్లి చెరువులను పరిశీలించే ఆలోచన ఉందని చెప్పారు. ఆనంద్ మల్లిగవాడ్‌ను హైదరాబాద్‌కు పిలిపించి ఇక్కడ చెరువుల పునరుద్ధరణపై సహాయ సహకారాలను కోరుతామని కమిషనర్ తెలిపారు. సున్నం చెరువు, అప్పాచెరువు, ప్రగతినగర్ ఎర్రకుంట, కూకట్‌పల్లి చెరువుల్లో కూల్చివేతల వ్యర్థాలను తొలగిస్తామన్నారు. చెరువుల పరిసరాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి పునరుద్ధరిస్తామన్నారు.

## ఆదాయం లీకేజీని అరికట్టండి!

సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు. కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్ధప్రకాష్ పాల్గొన్నారు.

## పట్నం వదిలి.. పల్లెబాట

సొంత గ్రామాలకు పయనమయ్యారు. వాహనాలతో హొటళ్ళు, దాబాలు కిటకిటలాడాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద దసరా వాహనాల రద్దీ నెలకొంది. టోల్‌గేటు వద్ద వాహనాలు బారులు తీరి వెళ్లాయి. 16గేట్లకు గాను 10 గేట్లకు ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. సాధారణ రోజుల్లో 35 వేలకు పైగా రాకపోకలు సాగిస్తుండంగా దసరా నేపథ్యంలో గురువారం 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించిన్నట్టు నిర్వహకులు తెలిపారు. ఫాస్టాగ్‌లతో టోల్‌గేటు వద్ద వాహనాలు సాఫిగా వెళ్ళిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కాకుండ టోల్‌గేటు నిర్వహకులు నియంత్రణ చర్యలు చేపట్టారు. టోల్‌గేటు నిర్వహకులు, ట్రాఫిక్ పోలీసులు జాతయరహదారిపై పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్ జామ్‌కాకుండా చూశారు.

## అస్తవ్యస్త విధానాలతో కాంగ్రెస్ పాలన

హైదరాబాద్, అక్టోబరు 10 : బీఆర్ఎస్ ప్రభుత్వంలాగానే కాంగ్రెస్ సర్కారు కూడా అస్తవ్యస్త విధానాలతో పాలన కొనసాగిస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎసలాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనాలోచితంగా వ్యవహరిస్తుండడంతో లక్షలాది మంది ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మూసీ సుందరీకరణకు బీజేపీ వ్యతిరేకం కాదని చెప్పారు. కానీ, ఆ పేరు చెప్పి, పేదల ఇళ్లు కూల్చడమేంటని నిలదీశారు. మూసీతో ముడిపడి ఉన్న నగర మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం చూపకుండా పేదల ఇళ్లు కూల్చి, వేలాది మంది బాధితులను ఎలా ఆదుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ కూడా పేదల ఇళ్లు మార్కింగ్ చేసిందని, స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనకడుగు వేసిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి రూరల్, అర్బన్, హైదరాబాద్ సెంట్రల్, మహంకాళి, గోల్కొండ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని, ఆ తర్వాతే సుందరీకరణ పనులు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలంటూ కొన్ని కూల్చివేతలు చేపట్టి భయభ్రాంతులకు గురిచేయగా, ఇప్పుడు హైడ్రా పేరిట కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని మండిపడ్డారు.

## అది పరిహారం కాదు.. పరిహాసం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబరు 10 : వరదలు ముంచెత్తిన నష్టంతో విలవిలలాడిన రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కారు మరో సారి నిండా ముంచిందని, అది పరిహారం కాదు.. పరిహాసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. 3.35 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే.. 79,574 ఎకరాలకు కంటి తుడుపుగా పరిహారమిచ్చి మమ అనిపించడం దారుణమని పేర్కొన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ఉదారంగా వ్యవహరించలేరా? మానవత్వం ప్రదర్శించలేరా? అని నిలదీశారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. 5.20లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందంటూ కేంద్ర బృందానికి నివేదిక ఇచ్చింది నిజం కాదా? అని నిలదీశారు. ఇప్పుడు ఇంత భారీ కోతలతో పంట నష్టం అంచనాలను ఎందుకు తలకిందులు చేశారో..సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కొండా సురేఖకు సమన్లు!

వ్యక్తిత్వ హననానికి ప్రయత్నించారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి తొమ్మిదేళ్ల పాటు మంత్రి హోదాలో రాష్ట్ర ప్రగతి కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టానని కేటీఆర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాంటి తనపై రాజకీయంగా బురద జల్లేందుకు ఫోన్ ట్యాపింగ్, సినీ రంగ ప్రముఖులను బెదిరించడం, డ్రగ్స్, రేవ్ పార్టీలంటూ తనకు ఎలాంటి సంబంధం లేని అవాస్తవ విషయాలను ఆపాదిస్తూ అసత్యాలను కొండా సురేఖ మీడియా ముందు మాట్లాడి తన గౌరవ మర్యాదలకు భంగం కలిగించారని కేటీఆర్ పేర్కొన్నారు. భారత న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం సురేఖపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదు చేయాలని తన ప్రైవేట్ ఫిర్యాదులో కోరారు. ఈ కేసులో సాక్షులుగా తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్‌లను పేర్కొన్నారు. కొండా సురేఖ చేసిన వివాదస్పద వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు, టీవీ చానెళ్లలో ప్రసారమైన వార్తలు, పత్రికల్లో, వెబ్‌సైట్లలో ప్రచురితమైన వార్తా కథనాలను కలిపి మొత్తం 23 ఆధారాలను కోర్టుకు కేటీఆర్ న్యాయవాదులు సమర్పించారు.

## 'స్టేట్' మారాల్సిందే!

కేంద్రం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ విషయంలో స్పష్టమైన తేడా వచ్చింది. ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆయన తెలంగాణలో విధులు నిర్వహించడానికి వీల్లేదని, వెంటనే రిలీవ్ కావాలని టీ-హైకోర్టు గత ఏడాది స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇతర అధికారులకు సంబంధించిన వినతులను మరోసారి పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం, అభ్యంతరాల పరిశీలన బాధ్యతను కేంద్రం విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌కు అప్పగించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం, అధికారుల అభ్యర్థనలు తోసిపుచ్చుతూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో... ఐఏఎసలు ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, మల్లెల ప్రశాంతి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ... ఐపీఎసలు అంజనీ కుమార్, అభిలాష బిస్త్ ఏపీకి రానున్నారు.

## అక్రమంగా గృహ నిర్బంధం చేసే అధికారం కాంగ్రెస్‌కు లేదు

### బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ



హైదరాబాద్ (ఆర్ఎన్ఎ): హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపక్ష పార్టీ నేతలను అక్రమంగా గృహ నిర్బంధం చేసే అధికారం లేదని బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ విమర్శించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం సాగుతున్నదని ధ్వజమెత్తారు. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పత్రాల పంపిణీ నేపథ్యంలో ప్రతిపక్ష పారీలు నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, సెంట్రల్ జోన్ డీసీపీ, చిక్కడపల్లి ఏసీపీ ఆదేశాల మేరకు ముషీరాబాద్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు ముఠా జైసింహ, ఆయన అనుచరులను గాంధీనగర్‌లోని నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకులను చూసి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కారణం చూపకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో బుధవారం తాను అనేక అమ్మవారి పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండగా, పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేయడంతో తన అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల వరకు వెంటనే రుణమాఫీ చేయాలని, వర్షాకాలం రైతుబంధు నిధులు విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చెట్టును ఢీకొట్టిన కారు

### భారీగా ఎగిసిపడిన మంటలు

**నారాయణపేట (క్రైమ్ మిర్రర్):** కారు చెట్టును ఢీకొట్టగా భారీగా మంటలు ఎగిసిపడ్డ సంఘటన నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలో గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట నుంచి మంత్రాలయంకు బయలుదేరిన కారు మాగనూరు మండల కేంద్రంలోని రోడ్డు క్యాంపు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి చెట్టును ఢీకొట్టడంతో కారులో వేగంగా మంటలు వ్యాప్తి చెందాయి. అదృష్టవశాత్తు కార్ డోర్లు సకాలంలో ఓపెన్ కావడంతో అందులో పయనిస్తున్న కుటుంబ సభ్యులు బయట పడి ప్రాణాలు దక్కించుకున్నారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా వారు సంఘటన స్థలానికిచేరుకొని మంటలను ఆర్పేశారు. ప్రమాదం జరిగినప్పుడు కారులో నలుగురు చిన్నారులు, ముగ్గురు పెద్దవారు ఉన్నట్టు తెలిసింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సుప్రీంకోర్టు సౌత్ ఇండియా రీజినల్ బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే డిమాండ్‌తో దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. బుధవారం నల్లకుంటలోని కార్యాలయంలో సుప్రీంకోర్టు న్యాయవాది వినాయక్‌రావు, హైకోర్టు న్యాయవాది భూపాల్‌రాజ్‌లతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు నల్లకుంటలోని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశానికి సుప్రీంకోర్టు న్యాయ వాదులు, మేధావులు, పలువురు ప్రముఖులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## ప్రజలకు హరీశ్‌రావు బతుకమ్మ శుభాకాంక్షలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలంగాణ ప్రజలకు, మహిళలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మహిళలు అత్యంత ఇష్టపూర్వకంగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. పుష్పాలను పూజించి, ప్రేమించేది తెలంగాణ ప్రజలే. ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ఎంతో ఖ్యాతిని సంపాదించింది. మన బతుకమ్మ పండుగను అమెరికా కూడా అధికారికంగా గుర్తించడం మనందరికీ గర్వకారణం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ బతుకమ్మ పండుగ మీ జీవితంలో కొత్త వెలుగులు ప్రసాదించాలని, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఆక్రమణల ఫిర్యాదుపై అధికారుల విచారణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36 నాలా ఆక్రమణకు గురైందనే ఫిర్యాదుల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు విచారణ చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో కొన్నిచోట్ల నాలా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, మరికొన్ని ప్రాంతాల్లో నాలా కుంచించుకుపోయిందని హైడ్రాకు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఇందులో వాస్తవాలు తేల్చి తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా జీహెచ్ఎంసీని కోరింది. దీంతో ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నంబరు 36లో పర్యటించారు. జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ వద్ద నాలా ఆక్రమణకు గురైనట్టు అధికారులు నిర్ధారించారు. అనంతరం నాలా వెడల్పును తగ్గిస్తూ వ్యాపార సముదాయాలు వెలిసినట్టు తేలింది. కొన్ని ప్రాంతాల్లో నాలా కనిపించకుండా పోయినట్టు అధికారులు గుర్తించారు. ఈ అంశాలపై అధికారులు నివేదిక రూపొందించి హైడ్రాకు అందించనున్నారు.

## గ్రూప్-1 పరీక్షలకు వర్గీకరణ వర్తింపచేయాలి

### అప్పుడే సిఎం రేవంత్‌ను నమ్ముతాం: మందకృష్ణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మాదిగలను నమ్మించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ప్రకటనలు చేసినా, నమ్మే పరిస్థితి లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండానే 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ వర్తింపజేస్తామని చెప్పి, అమలు చేయకుండానే టీచర్ పోస్టులు భర్తీ చేశారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి శాసనసభలో చెప్పిన మాటలకే విలువలేదని విమర్శించారు. శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తామంటే అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వమే కాదు.. రేవంత్ ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఆరోపించారు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు వర్గీకరణ వర్తింపజేయాలని.. లేదంటే వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 పరీక్ష నిర్వహించాలని, గ్రూప్-3 పరీక్షలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-4 ఫలితాలు ఇప్పటికే 16 నెలలు ఆగాయని, వర్గీకరణ జరిగే వరకు మరో 2 నెలలు వాయిదా వేయాలని కోరారు. ఈ నెల 16న వరంగల్‌లో భారీ సమావేశం నిర్వహిస్తామన్న ఆయన.. ఆ సమావేశంలో అన్ని కమిటీల సభ్యులు పాల్గొంటారని అన్నారు. ఇప్పటివరకు ఆవేదనతోనే నిరసన చేశామని.. ఇకపై తమ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# రేవంత్ పాలనలో రైతులకు నిద్ర లేదు

### ఇచ్చిన హామీల కోసం రోడ్డెక్కుతున్నారు.. మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..? అని కేటీఆర్ నిలదీశారు. పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లు ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

### వ్యాపార రంగంలో విలువలకు పట్టం కట్టారని నివాళి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా రతన్ టాటా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రేవంత్.

# కొండా సురేఖపై కెటిఆర్ దావా

### నాగార్జున కేసులో సురేఖకు కోర్టు నోటీసులు



హైదరాబాద్,అక్టోబర్10(ఆర్ఎన్ఎ): మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరఫు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. భారాస నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఇదిలావుంటే నాగార్జున పిటిషన్ ఆధారంగా మంత్రి కొండా సురేఖకు నాంపల్లికోర్టు నోటీసులు జారీ చేసింది. తన కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాంటూ ఈనెల 8న కోర్టును కోరారు నాగార్జున. అలాగే వాంగ్మూలం కూడా ఇచ్చారు. సాక్షిగా సుప్రియ వాంగ్మూలాన్ని కోర్టు రికార్డు చేసుకుంది. ఆపై ఈరోజుకు విచారణను వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 23కు నాంపల్లి కోర్టు వాయిదా వేసింది.

## తెలంగాణ ఆడపడచులకు బతుకమ్మ శుభాకాంక్షలు

### ట్రాఫిక్ రూల్స్ పాటిద్దామని ప్రతిన చేయాలన్న పొన్నం

### బతుకమ్మ స్ఫూర్తితో చెరువులు కాపాడుకుందామన్న సీతక్క



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** :తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంత్రులు, పలువురు నేతలు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఇందులో వాహనదారులకు పలు సూచనలు చేశారు. సగటున దేశవ్యాప్తంగా సంవత్సరానికి లక్షా 60 వేల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని చెప్పారు. తెలంగాణలో సగటున రోజుకు 20 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని తెలిపారు. దసరా చెడుపై మంచి విజయం సాధించిన దానికి గుర్తు. కుటుంబ సభ్యులందరం కలిసి ఈ పండగకు ఆయుధపూజ చేసే సమయంలో ఒక ప్రతిజ్ఞ చేద్దాం. ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుందామని ప్రమాణం చేద్దాం. మద్యం తాగి వాహనం నడపరాదు.. ఇది ప్రమాదానికి సూచిక' అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.తెలంగాణ ప్రజలందరికీ మంత్రి సీతక్క సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ స్ఫూర్తితో ప్రకృతిని, చెరువులను కాపాడుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. చెరువులకు బతుకమ్మకు అవినాభావ సంబంధం ఉందని.. చెరువులు నిండితేనే మన పంటలు పండుతాయన్నారు. పంటలు పండుతేనే మనం పండుగ చేసుకోగలుగుతామన్నారు. అందుకే అందరమూ చెరువులను కాపాడుకుందామని చెప్పుకొచ్చారు. బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. వర్షాకాలం ముగుస్తున్న సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటామని తెలిపారు. చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. చప్పట్లతో ఆడుతూ గొంతెత్తి పాడటం వల్ల ఆనందం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చి పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించు కుందామన్నారు. పూలను పూజిస్తూ, చెరువులను ఆరాధిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని మంత్రి సీతక్క వెల్లడించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు.

## పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు

### రేవంత్ ఆరోపణలను తిప్పికొట్టిన వినోద్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తాను పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదు.. నా చరిత్ర అందరికీ తెలుసు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంపై తుపాకీ పెట్టిన రేవంత్ రెడ్డా నా గురించి మాట్లాడేది అని వినోద్ కుమార్ చురకలంటించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.నాకు ఓడిపోతే కేసీఆర్ ఉద్యోగం ఇచ్చారని రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆరంభం నుంచి నేను ఉన్నాను. నేను తెలంగాణ కోసం ఎంపీగా రాజీనామా చేసి గెలిచాను. ఢిల్లీలో తెలంగాణ కోసం 32 పార్టీలను ఒప్పించేందుకు కేసీఆర్‌తో కలిసి ప్రయత్నించాను. ప్లానింగ్ బోర్డు చైర్మన్‌గా నా భాధ్యతను తెలంగాణ అభివృద్ధి కోసం నిర్వర్తించాను. నా గురించి సీఎం హేళనగా మాట్లాడారు కనుకే స్పందిస్తున్నానని వినోద్ కుమార్ తెలిపారు.కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చినా మేము ప్రచారం చేసుకోలేదు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్




# అంచెలంచెలుగా ఎదుగిన రతన్ టాటా

**ర**తన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో-చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో

చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు. 1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో-డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు.991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

**భారతదేశం నిజంగానే పుణ్యదేశం...ఈ మట్టి మహిమేమో కానీ పలు సందర్భాల్లో పుణ్యపురుషులు ఉద్భవిస్తూనే ఉంటారు. మన అదృష్టం ఏమంటే రతన్ టాటా లాంటి ఓ పుణ్య పురుషుడిని మనతరంలో మనమంతా కళ్లముందు చూశాం. నమంతా ఇప్పుడు రతన్ టాటా అనే ఓ మహానుభావుడిని ప్రత్యక్షంగా చూశాం. ఆయన గురించి తెలుసుకున్నాం.**

# విపక్షాల ఐక్యత ఓ ఎండమావి !

ఆయన చర్యలను గమనించాం. ఆయన దేశం కోసం తపించి.. ఈ దేశ యువతకు మర్గనిర్దేశనం చేసేందుకు పడిన శ్రమను చూశాం. ఓ పారిశ్రామిక దిగ్గజంలా కాకుండా ఈ దేశాన్ని ముందుకు నడిపించే చోదకుడిలా టాటా ఎప్పుడూ ఆలోచించేవారు. ఇతర పారిశ్రామికవేత్తలకు రతన్ టాటా భిన్నం. ఆయన ఆలోచనలు భిన్నం. ఆయన నడవడి భిన్నం. ఆడంబరాలకు ఆయన దూరం. సన్మానాలంటే పెద్దగా ఇష్టం ఉండదు. రతన్ టాటా జీవితమంతా సింప్లిసిటీకి మారు పేరు. ఆయన జీవితాన్ని పరిశీలిస్తే రామాయణంలో జనకుని పాత్ర లాంటి ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి! అలాంటి ఓ మహానుభావుడు టాటా సంస్థను దిగ్గజ సంస్థగా ప్రపంచ వ్యాపార రంగంలో తీర్చి దిద్దారు. అలాగే నిజాయితీగా వ్యాపారం చేశారు. ఉప్పు నుంచి..విమానం వరకు స్పృషించని రంగాలు లేవు. నిజంగా యువతకు ఆయన ఓ రోల్ మోడల్. ఎలా ఎదగాలో..ఎలా మసలు కోవాలో..ఎలా వ్యాపారాన్ని నిజాయితీగా విస్తరించాలో అన్నదానికి కూడా ఆయన రోల్ మాడల్. తన వ్యాపారం కోసం ఏనాడూ రాజకీయ నేతల చుట్టూ తిరిగిన సందర్భాలు లేవు. ఆయన చుట్టే రాజకీయ నేతలు తిరిగి..తమ రాష్ట్రాల్లో వ్యాపారాన్ని పెట్టాలని అర్థించేవారు. రతన్ టాటా మరణంతో భారత దేశ పారిశ్రామిక చరిత్రలో ఒక శకం ముగిసింది! జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త, చైర్మన్ ఎమెరిటస్ ఆఫ్ టాటా సన్స్.. రతన్ నావల్ టాటా (86) ఇక లేరు అన్న విషయం నిజంగానే జీర్ణించుకోలేని వార్త. దేశం కోసం తపించిన ఓ తపస్వి నింగికేగాడు. తన జ్ఞాపకాలను , తన వ్యాపార సామ్రాజ్యాన్ని మనకు వదిలేసి కనిపించని లోకాలకు చేరుకున్నాడు. ఎంతటి పుణ్యం చేసుకుంటే తప్ప ఇంత గొప్ప జన్మ దక్కదు. వంటగదిలో వాడే ఉప్పు నుంచి.. ఆకాశంలో ఎగిరే విమానాల దాకా.. ఎన్నెన్నో ఉత్పత్తులు, సేవలతో భారతీయుల నిత్యజీవితంలో భాగమైన టాటా సామ్రాజ్యాన్ని రెండు దశాబ్దాలపాటు నడిపించిన ఆ పారిశ్రామిక దిగ్గజం.. మరలిరాని లోకాలకు తరలిపోయారు! అత్యంత నిరాడంబరంగా జీవించిన రతన్ టాటా అవివాహితుడు. ముంబయిలోని అత్యంత చిన్న ఇంట్లో ఆయన నివసించేవారు. తన టాటా సెడాన్ కారును ఆయనే నడిపేవారు. ప్రైవసీని



ఎక్కువగా ఇష్టపడేవారు. మీడియా ప్రచారానికి దూరంగా ఉండేవారు. తనతోపాటు పుస్తకాలను, సీడీలను, పెంపుడు కుక్కలను ఉంచుకునేవారు. రతన్ టాటా సేవాగుణంలో అత్యున్నతుడు. 1970లలోనే ఆయన సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ ఆసుపత్రి, వైద్య కళాశాలకు శ్రీకారం చుట్టారు. 1991లో ఆయన టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక, టాటా గ్రూప్ సేవా కార్యక్రమాలు కొత్త రూపును సంతరించుకున్నాయి. టాటా ట్రస్టులను మరింతగా విస్తరించారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ను స్థాపించారు. విద్యా రంగానికి మరింత ప్రోత్సాహమిచ్చారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యానికి అధినేత రతన్‌టాటా. కానీ, ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్టపడతారు. రతన్ టాటా నాయకత్వంలో.. టాటా గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది, జాగ్వార్, ల్యాండ్ రోవర్, కోరస్ స్టీల్ వంటి పెద్ద పెద్ద కంపెనీలను కొనుగోలు చేసింది. ఆయన టాటా కంపెనీని బహుళజాతి కంపెనీగా మార్చారు. సంస్థ విలువను నిలుపుకుంటూనే టాటా గ్రూప్‌ను ప్రపంచ బ్రాండ్‌గా మార్చారు. రతన్ టాటా దాతృత్వానికి పెట్టింది పేరు. టాటా గ్రూప్ సంపదలో అధిక భాగం టాటా ట్రస్ట్‌ల ద్వారా ధార్మిక కార్యక్రమాలకు కేటాయించేవారు. ఆయన ఎల్లప్పుడూ నైతిక వ్యాపార పద్ధతులను పాటిస్తూ.. సామాజిక బాధ్యత తీసుకోవాలని చెబుతుంటారు. రతన్ టాటా ఎప్పుడూ వినూత్నంగా ఆలోచించేవారు. ఆయన తీసుకున్న ఎన్నో సాహసోపేత నిర్ణయాలు సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడ్డాయి. ప్రపంచంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలలో రతన్ టాటా ఒకరు. అయితే ఆయన చెప్పుకో దగ్గ వ్యాపార దిగ్గజాలతో కలసి ఎక్కడా కనిపించే వారు కాదు. ఉప్పు నుంచి ఉక్కు వరకు టాటాలు ప్రవేశించని రంగమే లేదు. ఏ వ్యాపారమైనా నాణ్యతే, నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదిగిన టాటా గ్రూప్ ప్రస్థానంలో రతన్ టాటా కృషి అసామన్యమైనది. ఆయన దగ్గరుండి వ్యవపారాన్ని నమ్మంతో ముందుకు నడిపించారు. టాటా ఉత్పత్తి అంటే నమ్మకం అన్న భావన కలిగించారు. అది భారతీయుల్లో విడదీయరాని బంధంగా మారింది. అత్యంత సాధారణ జీవితం గడుపుతూనే 6 ఖండాల్లోని వందదేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. నిత్య మార్గదర్శ కుడిగా, దాతృత్వశీలిగా, మానవతావాదిగా నిలిచిన రతన్ టాటా.. ప్రపంచంలోనే దిగ్గజ వ్యాపారవేత్తల్లో ఒకరిగా ఎదిగారు. రతన్ టాటా ఎప్పుడూ లాభాల కంటే చిత్తశుద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయన ఎంతో వినయంగా ఉంటారు. ప్రచారాలకు, ఆర్భాటాలకు దూరంగా.. సాధారణ జీవనశైలితో ఉండటానికి ఇష్ట పడతారు. రతన్ టాటాకు ఉన్న ఈ ప్రత్యేక లక్షణాలే ఆయనను కార్పొరేట్ టైటాన్‌గా నిలబెట్టాయి. కార్ల రంగంలో దిగ్గజ కంపెనీగా నిలబెట్టినా.. సామాన్యులకు కారును అందుబాటులోకి తీసుకుని రావాలని తపించారు. ఆయన తపనలోంచి వచ్చిందే నానో కారు. కేవలం లక్షకే నానో కారును మార్కెట్లో ప్రవేశ పెట్టారు. అలా రతన్ టాటా 2009లో సామాన్యుల కోసం రూ. లక్షకే నానో పేరుతో చీపెస్ట్ కారును మార్కెట్లోకి తీసుకొచ్చారు. ప్రజలపట్ల ఉన్న ప్రేమకు ఇది నిదర్శనంగా చూడాలి. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గొప్పతనం అంతాఇంతాకాదు. ఆయన మన నేలపై నడయాడిన ఓ రుషితుల్యుడు.

## పారసీల అంత్యక్రియలు భిన్నం

### శరీరాన్ని పక్షులకు ఆహారంగా వదిలేస్తారు

**భా**రతదేశపు ప్రముఖ వ్యాపారవేత్త, పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా బుధవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. రతన్ టాటా వయసు 86 ఏళు . గత కొన్ని రోజులుగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత వారం రోజులుగా ఆరోగ్యం విషమించింది. ఆస్పత్రి నుంచి రతన్ టాటా భౌతికకాయాన్ని కోల్బాలోని ఆయన ఇంటికి తరలించారు. ఆయన భౌతికకాయాన్ని గురువారం వర్లీ శ్మశానవాటికకు తరలించనున్నారు. అంత్యక్రియలు ఇక్కడే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్సీ ఆచారాల ప్రకారం రతన్ టాటా అంత్యక్రియలు నిర్వహిస్తారా లేదా అనే దానిపై ఎటువంటి సమాచారం వెల్లడి కాలేదు. అయితే పార్సీల అంత్యక్రియల సంప్రదాయం హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల అంత్యక్రియల సంప్రదాయానికి భిన్నంగా ఉంటాయి. పార్సీలు హిందువులలాగా తమ బంధువుల మృతదేహాలను దహనం చేయరు. ముస్లింలు, క్రైస్తవులలాగా శవ పేటికల్లో పెట్టి పాతిపెట్టరు. వీటన్నిటికి భిన్నంగా పార్సీల అంత్యక్రియలు ఉంటాయి. ఈ సంప్రదాయం 3 వేల సంవత్సరాల నాటిది. పార్సీల స్మశానవాటికను దఖ్మా లేదా టవర్ ఆఫ్ సైలెన్స్ అంటారు. టవర్ ఆఫ్ సైలెన్స్ వృత్తాకార బోలు భవనం రూపంలో ఉంటుంది. పార్సీల్లో ఎవరైనా మరణిస్తే.. వారు మరణించిన అనంతరం వారి భౌతిక కాయాన్ని శుద్ధి చేసే పక్రియను నిర్వహిస్తారు. అనంతరం వారి మృతదేహాన్ని 'టవర్ ఆఫ్ సైలెన్స్'లో బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. పార్సీల అంత్యక్రియల పక్రియను దోఖ్మెనాషిని అంటారు. ఇందులో మృత దేహాలను ఆకాశంలో ఖననం చేస్తారు. అంటే.. మృతదేహాన్ని సూర్యరశ్మికి, మాంసాహార పక్షులకు ఆహారంగా బహిరంగ ప్రదేశంలో వదిలివేస్తారు. అంటే మరణించిన తర్వాత కూడా జీవితంలో చివరి దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించడమే.. ఈ రకమైన అంత్యక్రియలు నిర్వహించడంలో గల ముఖ్య ఉద్దేశమని తెలుస్తోంది. అంతేకాదు పార్సీ తరహాలోనే బౌద్ధ మతానికి చెందిన వారు కూడా ఇలాంటి అంత్యక్రియలను నిర్వహిస్తారు. మృత దేహాన్ని కూడా రాబందులకు అప్పగిస్తారు. అలాంటిదే హైదరాబాద్‌లో ఉన్న పార్సీ గుట్ట. ఇక్కడ బావిలాంటి కట్టడంలో ఇనుప జాలీపై వారి శరీరాలను వదిలేస్తారు.

# ఉద్యోగులంటే అమిత ప్రాణం

వారి సంక్షేమానికి వెనక్కి తగ్గని వైనం ముంబై దాడుల సందర్భంగా అండగా నిలిచిన రతన్ ముంబయిలోని తాజ్ హోటల్‌లో 2008లో ఉగ్రదాడి జరిగింది. ఆ సమయంలో రతన్ టాటా చూపించిన ఉదారత ఎంతో గొప్పది. హోటల్ సిబ్బందితోపాటు బాధితులుగా మారిన వారందరికీ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. దానికి కట్టుబడి ఉన్నారు. వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించే క్రమంలో ఆయన ఎప్పుడూ భారతీయ విలువలు, సంస్కృతిని విస్మరించలేదు. భారతీయుడిగా గర్వపడుతూ.. ఆధునిక వ్యాపారంలోనూ ప్రపంచంతో పోటీ పడ్డారు. ద్యోగుల పట్ల ఆయన ఎంతో శ్రద్ధ చూపేవారు. సంక్షోభ సమయాల్లో ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడేవారు. టాటా స్టీల్‌లో కంపెనీలో పనిచేసే ఉద్యోగులు మరణించినప్పుడు వారి కుటుంబ బాధ్యత తీసుకున్నారు.రక్తపోటు స్థాయులు అకస్మాత్తుగా పడిపోవడం తో మూడు రోజుల క్రితం ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్య పరిస్థితి విషమించి.. బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. తన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో ఆందోళన వ్యక్తం కావడంతో.. 'నేను బాగానే ఉన్నా.. ఆందోళన వద్దు' అంటూ ప్రకటన చేసిన మూడు రోజులకే ఆయన కన్నుమూశారు. ఇక వ్యాపార రంగంతోపాటు దాతృత్వంలో ఆయన సేవలకు



గుర్తింపుగా కేంద్రం పలు ప్రతిష్టాత్మక అవార్డులు ప్రదనాం చేసింది. 2000 ఏడాదిలో రతన్ టాటాకు కేంద్రం పద్మభూషణ్, 2008లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక రతన్ టాటాకు ఇటీవల ప్రతిష్టాత్మక 'పీవీ నర్సింహారావు స్మారక అవార్డు' లభించింది. సామాజిక సంక్షేమం, మానవతా దృక్పథంతో అసాధారణ అంకిత భావం ప్రదర్శించిన వారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరిట స్మారక పురస్కారం అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో రతన్ టాటా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రతన్ టాటా.. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగరత్న అవార్డును కూడా అందుకున్నారు. గతేడాది ఆగస్టులో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, దేవేంద్ర ఫడ్నవీస్ రతన్ టాటా నివాసంలో ఉద్యోగ రత్న అవార్డుతో ఆయన్ని సత్కరించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 'ఉద్యోగ రత్న' అవార్డును తీసుకువచ్చింది. విశిష్ట వ్యక్తులకు ఇచ్చే మహారాష్ట్ర భూషణ్ అవార్డు మాదిరిగానే రతన్ టాటాను ఉద్యోగ రత్న అవార్డుతో సత్కరించింది. రతన్ టాటా సేవా గుణంలో అత్యున్నతుడు. వేల కోట్ల రూపాయలు విరాళాలు ఇచ్చిన పారిశ్రామికవేత్తల్లో రతన్ టాటా ఒకరు. టాటా ట్రస్టుల కింద వ్యక్తిగత స్థాయిలో రూ.లక్షల విరాళాలు అందించారు. ఆరోగ్య రక్షణ, విద్య, గ్రామీణాభివృద్ధి తదితర రంగాలకు భారీగా విరాళాలు అందించారు. పెంపుడు జంతువుల కోసం రూ.165 కోట్ల వ్యయంతో టాటా ట్రస్ట్ స్మాల్ యానిమల్ హాస్పిటల్ నిర్మించారు. 1970లలోనే సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఆగాఖాన్ హాస్పిటల్, మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఆయన టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సేవా కార్యక్రమాలను మరింత విస్తరించారు. కరోనా మహమ్మారిపై పోరు కోసం రూ.1500 కోట్ల భూరి విరాళం ప్రకటించారు.

# ఘనంగా మార్కండేయనగర్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు





**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంబరాన్నంటాయి. మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పూలతో బతుకమ్మలను తీసుకువచ్చి ఆడిపాడారు. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి ఆటో పాటలతో మహిళలు అంత ఒక్కచోట చేరి బతుకమ్మ ఆడారు. ప్రకృతిని ఆదరించే గొప్ప పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తూ పూలను దైవంగా పూజించే సంప్రదాయ బద్ధమైన పండగ అంతటి ప్రత్యేకత తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరక పూలు తీరక రంగులతో ఆడుకునే గొప్ప పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా చైర్మన్ కే తెలుసు నాకు తెలియదు..!

## షాద్ నగర్ మున్సిపాలిటీ బతుకమ్మ సంబరాలపై కమిషనర్ చీమ వెంకన్న



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, షాద్ నగర్: షాద్ నగర్ మున్సిపాలిటీలో మీడియా పట్ల అధికారుల ప్రజాప్రతినిదులు రోజుకో తీరు ప్రదర్శిస్తుంటారు. ఇప్పటికే స్థానిక మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాలకు మీడియా రాకుండా పంగనామాలు పెట్టిన పాలకవర్గం, అధికారులు ఇప్పుడు ప్రభుత్వం ద్వారా నిర్వహించే బతుకమ్మ సంబరాల కార్యక్రమాన్ని కూడా ఆహ్వానించకుండా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. సాయంత్రం స్థానిక గంజ్ లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంటూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆహ్వానించారు. అంతేకాకుండా స్థానిక మున్సిపల్ చైర్మన్ తదితర కౌన్సిలర్లు, వారి బంధు బలగం కూడా కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ నిధులు ఖర్చుపెట్టి నిర్వహించిన ఈ మున్సిపాలిటీ బతుకమ్మ సంబరాలకు మీడియా కు సమాచారం ఇవ్వకపోవడం కోస మెరుపు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్నను వివరణ కోరితే.. నాకు సంబంధం లేదు అంతా చైర్మన్ చూసుకుంటా అన్నాడు.. ఆయనే చూసుకున్నాడు అంటూ తాపీగా సమాధానం చెప్పాడు. ఇదేమి పద్ధతి అని ప్రభుత్వ వేడుకలకు కూడా మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం ఏమిటని కమిషనర్ చీమ వెంకన్న అంతా చైర్మన్ కె తెలుసు అన్నట్టు మాట్లాడడం గమనార్హం. ఇటీవల జూనియర్ కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తదితరులు రాకుండానే కార్యక్రమం ఏర్పాటు చేసిన కమిషనర్ చీమ వెంకన్న పై చైర్మన్ నరేందర్ చెడమడ వాయించేసిన సంగతి తెలిసిందే. మరి ఇప్పుడు కమిషనర్ చైర్మన్ చెప్పినట్టే వింటున్నాడు కాబోలు అని మీడియా ప్రతినిధులు గుసగుసలాడుతున్నారు.. మొత్తానికి అధికారికి బాగానే జ్ఞానోదయం జరిగిందని అనుకుంటున్నారు. ప్రభుత్వ సమ ఖర్చుపెట్టి మీడియాకు సమాచారం లేకుండా ప్రజలకు తెలియకుండా వీళ్ళు చేసే కార్యక్రమాల గురించి ఉన్నత అధికారులకే తెలియాలి.. ఈ లెక్కన చైర్మన్ కమిషనర్ మధ్య అంతర్గత విభేదాలు ఇంకా కొనసాగుతూనే ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి తెరవెనుక అధికారి కృషి చేయాల్సిన అవసరం ఉంటుంది ఆయనే అఫీషియల్ గా అందరికీ ఆహ్వానాలు అందజేసేందుకు కింది సాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుంది. అంత చైర్మన్ కే తెలుసని అమాయకంగా మాట్లాడిన కమిషనర్ మాటలు వింటే మీడియా కూడా ఆలోచించక తప్పదు.



## కాలువ నిర్మాణం లేక పబ్లిక్ ఇబ్బందులు

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మురుగు కాలువ నిర్మాణం లేకపోవడంతో మిర్యాలగూడ పట్టణంలోని 23వ వార్డు, అశోక్ నగర్ కాలనీలో గత ఐదారు సంవత్సరాలుగా కేవలం కొద్ది వర్షం పడితేనే తీవ్రమైన సమస్యలు ఎదురవుతున్నాయి. కాలనీలో ఉన్న బైక్ మెకానిక్‌ల దుకాణాల్లోకి వర్షపు నీరు చేరడంతో వారిని భారీ ఆర్థిక నష్టాలు వేధిస్తున్నాయి. మెకానిక్‌లు సుమారు 10 నుంచి 20 వేల రూపాయల వరకు నష్టపోతున్నారు.కాలనీలోని ఇళ్లలోకి వర్షపు నీరు ప్రవేశించి ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతోంది. గత ఐదేళ్లుగా కాలువ నిర్మాణం కోసం ప్రజలు నిరంతరం కృషి చేసినప్పటికీ, ఆ పనిని ఇప్పటివరకు చేపట్టలేదు.గత మరియు ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో ఈ సమస్య కొనసాగుతూనే ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్పందిస్తూ ఎఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్, బిఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ప్రస్తుతం ఉన్న పాలకులు సమస్యను గమనించి, త్వరగా కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



## 13వ వార్డులో పాడైపోయిన బోరును బాగు చేయించిన మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ 13 వ వార్డులో పాడైపోయిన బోరును వార్డు కౌన్సిలర్ నూర్జహాన్ బేగం మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఛైర్ పర్సన్ బోరుకు మరమ్మతులు చేయించారు.కాలనీ వాసులు ఛైర్పర్సన్ కు, కౌన్సెలర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ అతిక్, శ్రావణ్, రఘునందన్ రెడ్డి, అర్షద్ పాల్గొన్నారు.

## చెట్టు ని డీ కొని యువకుడు మృతి



**క్రైమ్ మిర్రర్, నందిగామ:** చెట్టు ని ఢీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన నందిగామ మండల కేంద్రాలోని కమల్ వైన్స్ లో జరిగింది. నందిగామ సీఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నందిగామ మండల కేంద్రానికి చెందిన చించేటి యాదగిరి (40) లో షాద్ నగర్ నుండి నందిగామ కి వస్తుండగా ప్రమాదవశత్తు బైక్ ఆదపు తప్పి చెట్టు డీ కొనగా వాహన దారాలు 108 అంబులెన్సు కి సమాచారం ఇవ్వగా షాద్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిననట్లు సీఐ తెలిపారు. మృతి భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు



## దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

### మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ తనయుడు పానుగోతు తరుణ్ నాయక్

**సంస్థాన్ నారాయణపూర్, అక్టోబర్10( క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవిని దర్శించుకోని 50 కేజీల బియ్యం, అలాగే వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి ని దర్శించుకుని 6666/- రూపాయలు అందజేసిన వెంకంబావి తండ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ తనయుడు పానుగోతు తరుణ్ నాయక్.( నాయక్ నెట్ వరల్డ్ )

## సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### గొట్టుముక్కల సునీత హర్షిత ,బేబీ స్మైలీ , స్మార్ట్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి 11వ వార్డులో సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా 11వ వార్డు మహిళలు కలిసి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అత్యంత భక్తి,శ్రద్ధలతో కొలుస్తూ పూలను దైవంగా పూజించే సాంప్రదాయ బద్ధమైన పండగ అంతటి ప్రత్యేకత తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంగిలిపూలను వేదజల్లుకొనే అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు.. తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతిని, పల్లె జీవనాన్ని చాటి చెప్పే ప్రకృతి పండుగ ప్రస్తుత పరిస్థితుల్లో పండుగలపై ఆధునిక ప్రభావం పడుతున్న బతుకమ్మ వేడుకల్లో సాంప్రదాయమే ప్రజల బతుకుల్లో భాగమైన బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఆడపడుచులు ఆనందంగా జరుపుకునే పెద్ద పండుగ బతుకమ్మ బతుకమ్మ తల్లి అని వారు అన్నారు .

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరులో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తీసుకుని వచ్చి ఆటపాటలతో మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ ఆడారు. కాలనీల వారిగా ఎక్కడికక్కడ మహిళలు కలిసి బతుకమ్మ ఆడారు. చిన్న,పెద్ద, ముసలి ముతక అనే భేదం లేకుండా అందరూ బతుకమ్మ ఆటపాటలను తిలకించారు. పలువురు మహిళలు ప్రత్యేకంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





# మర్రిగూడ ప్రభుత్వ దావాఖానాలో బాలింత మృతి

**డాక్టర్ ల నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు..!?**

**ఇప్పటికే నల్లగొండ జిల్లాలో వరుస పెట్టిన మహిళా మరణాలు.**

**మరణం వెనుక ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమా..!?**

**గిరిజన మహిళా మృతిపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టేనా...!?**




**నల్లగొండ (క్రైమ్ మిర్రర్):** గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు వదిలిన సంఘటన జిల్లాలోని మర్రిగూడ మండలంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని తూర్పు తండాకు చెందిన ఒక గర్భిణీ స్త్రీ ప్రసవ నొప్పులు రావడంతో, కుటుంబ సభ్యులు ఆమెను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న ఫిజీషియన్ డాక్టర్ ప్రణయ్, స్టాఫ్ నర్సులతో కలిసి సుమారు రాత్రి పది గంటల యాభై నిమిషాల సమయంలో, గర్భిణీ స్త్రీకి ప్రసవం చేయడంతో ఆమె పండండి పాపకు జన్మనిచ్చింది. ప్రసవించిన తరువాత జన్మనిచ్చిన తల్లి ఆరోగ్యం పట్ల వైద్యులు శ్రద్ధ తీసుకోకుండా, నిర్లక్ష్యం వహించడంతోనే తల్లి చనిపోయి ఉండవచ్చని మర్రిగూడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రసవించిన వెంటనే తల్లి ఆరోగ్య పరిస్థితితులను తెలుసుకోకుండానే, బెడ్ పై ఉంచి డాక్టర్ విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతి గదికి వెళ్ళి సుమారు రాత్రి ఒంటిగంట సమయంలో తల్లి మరణించిన విషయాన్ని విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సులు డాక్టర్ లకు తెలియపరిచారని వినికిడి..!? మహిళా బలహీనంగా ఉందని తెలిసి కూడా ఆమెకు సరిఅయిన రీతిలో వైద్యం చెయ్యకుండానే, నార్మల్ డెలివరీ చేశారని అనుకుంటున్నారు..!? మహిళా మరణంతో విధుల పట్ల డాక్టర్ కి ఎంత అలసత్వం వహించారో తెలుస్తుందంటున్నారు ప్రజలు.. ఇంత జరిగినా నిజాన్ని కప్పి పెట్టేలా అధికారులు మంతనాలు చేస్తున్నారనే ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. జిల్లాలో ఇప్పటికే పలుచోట్ల మహిళల మరణం ప్రభుత్వ దావఖానా పని తీరుకు అద్దం పడుతుంది. ఇంతకీ ఈ నిర్లక్ష్యంపై ఉన్నత అధికారులు కాంట్రాక్ట్ వైద్య అధికారి ప్రణయ్ పై చర్యలు తీసుకుంటారా...!? గుట్టు చప్పుడు కాకుండా గంప సదురుతారా అన్నది చూడాల్సి ఉంది.. ఇదిలా ఉండగా మా తప్పేమి లేదంటూ సూపరిండెంట్ శంకర్ నాయక్ చెప్పుకొచ్చారు. ఈ నిర్లక్ష్యంపై సమగ్ర నివేదిక వచ్చే వరకు క్రైమ్ మిర్రర్ వరుస కథనాలు ప్రచురిస్తూనే ఉంటుంది..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**

## నేడు కోందుర్గుకు సీఎం రేవంత్ రెడ్డి రాక

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్, జిల్లా కలెక్టర్ శశాంక**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి షాద్ నగర్::** కొందుర్గు మండల కేంద్రంలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. కుందూరు మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 11 లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం 25 ఎకరాల భూమిని కేటాయించారు. 12వ తరగతి వరకు ఉండే ఈ పాఠశాల ద్వారా ఇంగ్లీష్ మీడియం విద్య పేదలకు అందుతుందని ఎమ్మెల్యే అన్నారు. శు క్రవారం రెండు గంటలకు సీఎం రేవంత్ రెడ్డి కొందూర్గుకు చేరుకుంటారని తెలిపారు. సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక శంషాబాద్ డిసిపి రాజేష్ బృందం పరిశీలించి సూచన సలహాలు తెలియజేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల వ్యాప్తంగా చివరిరోజు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. మహిళలంతా తీరొక్క పువ్వులతో శ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు.మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ ఆలయం మరియు మార్కండేయ దేవాలయం,కనకదుర్గాదేవి ఆలయాల్లో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు.. మహిళలంతా తీరొక్క పాటలతో, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ అడిపాడారు..మాజి సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు పేర్చిన అతిపెద్ద బతుకమ్మ ఆకట్టుకుంది. రీక్షపై ప్రదర్శన గా మార్కండేయ దేవాలయం కు తీసుకెళ్లారు...ప్రతి సంవత్సరం ఒక కొత్త రకంగా బతుకమ్మను తయారు చేస్తారు..మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద ప్రజల సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం

**కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు జంగ నర్సింహా**



**క్రైమ్ మిర్రర్ , నందిగామ:** పేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరమని నందిగామ మండల పార్టీ ప్రైసిడెంట్ జంగా నర్సింహా అన్నారు. నందిగామ మండల కేంద్రానికి చెందిన 28 000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొమ్ము క్రిష్ణ, దేపల్లి కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కుంద్రాప్ వెంకట్ రెడ్డి, సత్తిపండు, ఎర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్వగూడలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి పట్టణ పరిధిలో ఎర్వగూడ గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు మహిళలు. తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. మహిళలందరూ ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ చేతపట్టి డీజే బతుకమ్మ పాటలతో మహిళలందరూ తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో గౌరీదేవిని ఒక్కో రోజు ఒక్కో రూపంతో కొలుస్తారు. చివరి పెద్ద బతుకమ్మ సద్దుల బతుకమ్మ అంటే చివరి రోజు. బతుకమ్మను ఆటపాటలతో గంగమ్మ ఒడికి చేరుస్తారు. సత్తుపిండి. పెరుగన్నం. పులిహోర. దేవికి నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటుతు. నృత్యాలతో సందడి వాతావరణం లో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయనగర్‌లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు





**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను అంబరాన్నంటాయి. మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వీరాంజనేయ స్వామి దేవాలయం అద్యక్షులు గద్దె కృష్ణల ఆధ్వర్యంలో దేవాలయం వద్ద బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పూలతో బతుకమ్మలను తీసుకువచ్చి ఆడిపాడారు. తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి ఆటో పాటలతో మహిళలు అంత ఒక్కచోట చేరి బతుకమ్మ ఆడారు. ప్రకృతిని ఆదరించే గొప్ప పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తూ పూలను దైవంగా పూజించే సంప్రదాయ బద్ధమైన పండగ అంతటి ప్రత్యేకత తెలంగాణ బతుకమ్మ పండుగకు ఎంగిలి పూలను వెదజల్లుకునే అమావాస్య నుంచి తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరక పూలు తీరక రంగులతో ఆడుకునే గొప్ప పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాక గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు.....

**బతుకమ్మ బహుమతులు ప్రధానం చేసిన పాపకారి లక్ష్మీకాంత్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్,ఆలేరు,అక్టోబర్ 10:-** ఆలేరు మండలంలోని కోలను పాకలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో పలువురు మహిళలకు ఆదర్శ కళానిలయం రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత పాపకారి లక్ష్మీకాంత్ రెడ్డి ప్రధమ, ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లమని తోట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మసంబరాలు.....

**బొల్లా బోని తోట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**



**క్రైమ్ మిర్రర్,ఆలేరు,:-** మండలంలోని కొలనుపాకలోబొల్లా బోని తోట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## రాంపూర్ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మను గ్రామ మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను తయారుచేసి అందంగా ముస్తాబు చేశారు.గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మలను పెట్టి బతుకమ్మల చుట్టూ గ్రామ మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.అనంతరం గ్రామంలోని ఊర చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మందడి బాల్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి,గ్రామ మాజీ ఎంపీటీసీ మందడి సునీత బలరాం రెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు,గ్రామ చిన్నారులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాకాళి అలంకరణలో ముగ్గురమ్మలు

**క్రైమ్ మిర్రర్ , వలిగొండ :-** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ విద్యాపురంలో గల శ్రీ హరి హర శ్రీ శక్తి క్షేత్రంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవార్లు (మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి) మహాకాళి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భిన్నూరిగోపాలకృష్ణ,కమలాకరశర్మ, మనోహరి, అనురాధ, డాక్టర్ శ్రీనివాస్ గుప్త, డాక్టర్ ప్రశాంత్, పంతుళ్ల దత్తాత్రేయ శర్మ, కృష్ణకాంత్ శర్మ, రాకేష్ శర్మ, లోకనాథ్ శర్మ, శివ శర్మ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ముగిసిన బతుకమ్మ వేడుకలు

## ఊరూవాడ సంబరాలతో వీడ్కోలు

## హైదరాబాద్ సహా పట్టణాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



హైదరాబాద్,అక్టోబర్10(ఆర్ఎన్ఎ): తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన శివాజీ యువజన సంఘం సభ్యులు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ :-** వలిగొండ పట్టణ కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా నిర్వహించే శోభాయాత్రకు శివాజీ యువజన సంఘం సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాజీ యవజన సంఘం సభ్యులు, విశ్వ వ్యాప్తి భారత్ మహా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష మాటూరి శివకుమార్, మేసొళ్ళ హరీష్, మాటూరి నితిన్, మాటూరి ప్రభాస్, శిలోజు దుర్గాప్రసాద్, మాటూరి యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:-** వలిగొండ మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ సందర్భంగా మహిళలు, పురుషులు, పిల్లలు ఉదయాన్నే బతుకమ్మ కోసం పూలు సేకరించిందికై వివిధ ప్రాంతాలకు వెళ్లి పూలు సేకరించి అందమైన బతుకమ్మలను తీర్చిదిద్దారు. సాయంత్రం వేళ మహిళలంతా బతుకమ్మలతో ఒకే దగ్గరికి చేరుకొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం చెరువులు, కాల్వలలో బతుకమ్మలను వదులుతూ వెళ్లి రావమ్మ గౌరమ్మ అంటూ మహిళలు పాటలు పాడారు.

## విద్యుత్ వైర్ల దొంగలను గుర్తించి కఠినంగా శిక్షించాలి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:-** వలిగొండ మండల పరిధిలోని జాలకాలువ గ్రామ పరిసర ప్రాంతాల్లో మోటార్ల వైర్లను దొంగిలిస్తున్న దొంగలను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జాలుకాలువ పరిధిలోని ధర్మారెడ్డి పల్లి కాలువ వెంట మోటార్లకు ఉన్న విద్యుత్ వైర్లను అనేక సందర్భాల్లో గుర్తుతెలియని దుండగులు దొంగిలిస్తున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఒకే పంటలో ఇప్పటికి మూడుసార్లు ఈ రకంగా వైర్ల దొంగతనానికి పాల్పడ్డారని పోలీసు యంత్రాంగం రెవెన్యూ యంత్రాంగం దీనిపై దృష్టి పెట్టి దొంగల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని వారి కదలికలను గుర్తించి వెంటనే దోషులను పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.




## చిట్యాల లోఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. చిట్యాల్లోని పలుచోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు జరపడం జరిగింది. బతుకమ్మ చేసిన మహిళలకు బహుమతులు కూడా ప్రధానం చేయడం జరిగింది యూత్ సభ్యులు మరియు కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పలు రాజకీయ నేతలు యూత్ యువత పాల్గొనడం జరిగింది



## దుర్గామాత పూజల్లో పాల్గొన్న నారబోయిన రవి

### లక్ష్మీదేవి గూడెంలో అన్నదాన కార్యక్రమం





**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి గూడెంలో దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారు మల్లేష్, బీసం శ్రీశైలం, నకిరేకంటి చిన్న వెంకన్న, బండారు శ్రీశైలం, కొంపెల్లి సాయి, ఉప్పుత్తుల సత్యనారాయణ,ఉడుత సైదులు,శనగోని మల్లేశం, దుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప్పు గడ్డ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

క్రైమ్ మిర్రర్, ఆలేరు:- ఆలేరు మండలంలోని కొలనుపాక ఉప్పుగడ్డ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

## బ్రూక్, రూట్ శతక ధమాకా

### ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 823/7 డిక్లేర్డ్

ముల్తాన్(పాకిస్థాన్): ఇంగ్లండ్, పాకిస్థాన్ తొలి టెస్టులో రికార్డుల వెల్లువ కొనసాగుతున్నది. ముల్తాన్ పిచ్‌పై ఇరు జట్ల బ్యాటర్లు పరుగుల వరద పారిస్తున్నారు. ఓవర్‌నైట్ స్కోరు 492/3 నాలుగో రోజు తొలి ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లండ్ 823/7 వద్ద డిక్లేర్ చేసింది. హ్యారీ బ్రూక్(322 బంతుల్లో 317, 29ఫోర్లు, 3సిక్స్‌లు), జోరూట్(375 బంతుల్లో 262, 17ఫోర్లు) శతక గర్జన చేశారు. వీరిద్దరు పాక్ బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ రికార్డులు కొల్లగొట్టారు. టెస్టు క్రికెట్ చరిత్రలో బ్రూక్..రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీతో చెలరేగితే రూట్..తన కెరీర్‌లో ఆరో డబుల్ సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు. దీనికి తోడు టెస్టుల్లో ఒక జట్టు 800 స్కోరు చేయడం ఓరాల్‌గా ఇది నాలుగోసారి కాగా, ఈ శతాబ్దంలో ఇది మొదటిది కావడం విశేషం.బ్రూక్, రూట్ కలిసి నాలుగో వికెట్‌కు 454 పరుగుల భాగస్వామం నెలకొల్పి జట్టుకు రికార్డు స్కోరు అందించారు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌కు దిగిన పాక్..152 పరుగులకు 6 వికెట్లు కోల్పోయింది. అట్కిన్సన్ బ్రైడన్ కర్స్ రెండేసి వికెట్లతో పాక్ పతనాన్ని శాసించారు. చేతిలో నాలుగు వికెట్లు ఉన్న పాక్..ప్రస్తుతం 115 పరుగుల వెనుకంజలో ఉన్నది.



# క్లే కింగ్ బై బై

**కెరీర్‌కు వీడ్కోలు పలికిన రఫెల్ నాదల్**

**డెవిస్ కప్ టోర్నీ ఆఖరిదని ప్రకటన..**

**గాయాలతో సతమతమవుతున్న స్టార్ ప్లేయర్**

**స్పెయిన్ బుల్‌కు సహచర ప్లేయర్ల అభినందన**

**యుగానికొక్కడు! పోరాటయోధుడు! అద్భుత ప్రతిభాశాలి! ఇలాంటి ఉపమానాలన్నీ అతనికే వర్తిస్తాయేమో! ఆట కోసమే పుట్టాడా అన్న రీతిలో మూడేండ్ల ప్రాయంలోనే రాకెట్ పట్టిన కుర్రాడు..ప్రపంచ టెన్నిస్‌ను శాసించిన వైనాన్ని ప్రశంసించేందుకు పదాలు కూడా వెతుక్కోవాల్సిందేమో! స్పెయిన్ బుల్‌గా టెన్నిస్ ప్రపంచాన్ని మకుటం లేని మహారాజుగా ఏలిన రఫెల్ నాదల్ అసమాన కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాల పాటు ప్రపంచ క్రీడాభిమానులను తన అద్భుత ఆటతీరుతో అలరించిన నాదల్..ఆటకు ఇక సెలవంటూ ప్రకటించాడు. డేవిస్ కప్ టోర్నీ ఆఖరిదంటూ ప్రకటన చేసి అభిమానులందరినీ ఆశ్చర్యపరిచాడు. ఓపెన్ ఎరాలో 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో తిరుగులేని టెన్నిస్ తారగా మన్ననలు పొందిన నాదల్..ఫ్రెంచ్ ఓపెన్‌పై చెరుగని ముద్రవేశాడు. అసలు ఎవరికీ సాధ్యం కానీ రీతిలో 14 టైటిళ్లతో క్లే కింగ్ అన్న గౌరవాన్ని సొంతం చేసుకున్నాడు. రోజర్ ఫెదరర్, నొవాక్ జోకోవిచ్‌తో కలిసి బిగ్‌త్రీలో ఒకడైన నాదల్ లేని లోటు పూడ్చలేనిది.**



మాడ్రిడ్: ప్రపంచ టెన్నిస్‌లో ఒక శకానికి ముగింపు పడింది. క్రికెట్‌లో ఒక డాన్ బ్రాడ్‌మన్, సచిన్ టెండూల్కర్ ఎలాగో..టెన్నిస్ అనగానే వెంటనే గుర్తుకొచ్చే పేర్లలో రఫెల్ నాదల్ ఒకటి. జూలపాల జుట్టుతో 15 ఏండ్ల ప్రాయంలోనే ప్రొఫెషనల్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాదల్ 38 ఏండ్ల వయసులో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు అనూహ్యంగా ప్రకటించాడు. గాయాలు నీడలా వెంటాడుతున్న వేళ తిరిగి నిలదొక్కుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించినా ఈ పోరాట యోధుని కెరీర్ కొనసాగలేదు.ప్రపంచ టెన్నిస్ అభిమానులను ఒకింత షాక్‌కు గురిచేస్తూ నాదల్ సోషల్‌మీడియాలో వీడియో ద్వారా తన రిటైర్మెంట్ ప్రకటన వెలువరించాడు. నవంబర్‌లో జరిగే డెవిస్ కప్ ఫైనల్స్ తనకు చివరిదని పేర్కొన్నాడు. దేశం(స్పెయిన్) తరఫున చివరిసారి ఆడబోతున్నట్లు తెలిపాడు. గతేడాది నుంచి రకరకాల గాయాలతో ఇబ్బంది పడుతున్న నాదల్..ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో స్పెయిన్ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. సింగిల్స్‌లో జొకోవిచ్ చేతిలో ఓడిన నాదల్..డబుల్స్‌లో కార్లోస్ అల్కారజ్‌తో కలిసి క్వార్టర్స్ వరకు పోరాడాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే అనూహ్యంగా వెనుదిరగిన నాదల్ ఇదే తనకు చివరి సీజన్ అంటూ ప్రకటించాడు. అన్నట్లుగానే తన సుదీర్ఘ కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాడు.

## లక్ష్యసేన్ ఔట్



వాంటా(ఫిన్‌లాండ్): ఆర్కిటిక్ ఓపెన్‌లో భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ పోరాటం ముగిసింది. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-19, 18-21, 15-21తో చో టీన్ చెన్(చైనీస్ తైపీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. గంటా 10 నిమిషాల పాటు సాగిన పోరులో 23 ఏండ్ల లక్ష్యసేన్ స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయాడు. తొలిగేమ్‌ను 21-19తో గెలిచిన లక్ష్యసేన్..వరుస గేముల్లో ప్రత్యర్థికి తలొగ్గి మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. మిగతా మ్యాచ్‌ల్లో కిరణ్ జార్జ్ 17-21, 8-21తో జొనాథన్ క్రిస్టి(ఇండోనేషియా) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బన్సోద్ 15-21, 8-21తో రచనోక్ ఇటానోన్‌పై ఓడగా, ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్ వేర్వేరు ప్రత్యర్థుల చేతుల్లో పరాజయం పాలయ్యారు. మిక్స్‌డ్ డ బుల్స్‌లో సతీశ్‌కుమార్, కరుణాకర్ జోడీతో పాటు మహిళల డబుల్స్‌లో రుతుపర్ణ, స్వేతపర్ణ ద్వయం పోరాటం ముగిసింది.

## తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

**మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి౦ చేర్మెన్ హేమలత,రాజు**

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు విజయం కలగాలని మున్సిపాలిటీ ప్రజలు వారు చేసే ప్రతి పనిలో అమ్మవారి ఆశీస్సులతో విజయం చేకూర్చాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం విజయదశమి (దసరా) సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాలకు ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రావు,మేనేజర్ పర్వతాలు,వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, వై శివకుమార్,బాకీ విలాస్, జాపాల భావన సుధాకర్,కొప్పుల పద్మా శివయ్య,బాదావత్ రవి నాయక్ మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## సద్దుల బతుకమ్మ సంబరాల్లో మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి

**బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్వహించిన మేయర్ పారిజాత**

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని పలు కాలనిలలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బడంగ్ పేట్ లొ ఉన్న కాలనీలలో తిరుగుతూ కాలనిలో ఏర్పాటు చేసిన బతుకమ్మల వద్ద పాటలు పడుతూ కాలానివాసులతో బతుకమ్మ ఆడారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,లిక్కి మమత కృష్ణ రెడ్డి, సుర్ణగంటి అర్జున్, నాయకులు నయనా చారి,పెద్దబావి మౌనిక రెడ్డి,తుళ్ళ సునీత, అమృత నాయుడు తదితరులు.



## 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను సీఎం నెరవేరుస్తున్నారని తెలిపారు. ఇటీవలే రైతుల రుణమాఫీలు పూర్తిగా చేశారని చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు సీఎం కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, శంకర్ పల్లి పిఏసిఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ సాతా ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, కౌన్సిలర్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండగ తెలుగు సాంప్రదాయానికి ప్రతీక

**సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న చైర్ పర్సన్ బరిగెల హేమలత,రాజు గౌడ్**



మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అన్నారు గంగమ్మ చెంతకు గౌరమ్మను చేర్చే సమయంలో చెప్పలేనంత ఆనందం ఉప్పొంగుతుందన్నారు సాంప్రదాయ పండుగలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాపాల భావన సుధాకర్,రాజమోని రాజు,గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోకిలా సఫైర్ అపార్ట్మెంట్లో సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళ అధ్యక్షురాలు చైత్రిక



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామంలో, సుబిసి సఫైర్ అపార్ట్మెంట్లో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమ్యూనిటీ మహిళ అధ్యక్షురాలు చైత్రిక పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అపర ఆదిశక్తి అవతారం, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేసి మనల్ని అందరిని చల్లగా చూసే తల్లి, మనకు బతుకుని ఇచ్చే తల్లి బతుకమ్మ అని తెలిపారు. ప్రకృతిలోని గడ్డి పూలకు సైతం గౌరవం కల్పించిన ఉదాత్తమైన పండుగ మన బతుకమ్మ అని కొనియాడారు. ఆ తల్లి చూపు మనపై వర్షించాలని , సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థిస్తూ హిందూ బంధువులకు సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, అర్జున్, నేహర్షిత, అద్విత, ఖుషి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవీగా విజయవాడ అమ్మవారు

**విజయవాడ, (క్రైమ్ మిర్రర్):** ఇంద్రకీలాద్రి పై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవరోజు గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. దుర్గాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. జై దుర్గా జై జై దుర్గ అన్న నామస్మరంతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. కాగా దుర్గమును దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భవానీలు వచ్చారు. దుర్ఘతలను పోగొట్టే దుర్గాదేవిని దర్శించుకుంటే సద్గతులు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కాగా ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. మూలానక్షత్రం (అమ్మవారి జన్మనక్షత్రం) కావడంతో రాష్ట్ర నలుమూలల భారీగా తరలివచ్చారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. అన్ని క్యూలనూ ఉచితంగా వదిలేశారు. సామాన్య భక్తులతోపాటు, వీఐపీల తాకిడి ఎక్కువవ్వడంతో కొండ కిటకిటలాడింది. అమ్మవారు బుధవారం సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఆలయం మూసివేసే సమయానికి సుమారు 1.50 లక్షల నుంచి 2 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారని దుర్గగుడి అధికారుల అంచనా. సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రి లోకేశ్ దంపతులు ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. శరన్నవరాత్రి మహోత్సవాలలో అత్యంత కీలకమైన మూలా నక్షత్రం నాడు ఎలాంటి వివాదాలు, ఆటంకాలు లేకుండా భక్తులు దుర్గమ్మను సరస్వతీ అలంకారంలో దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళిక, పోలీసు, రెవెన్యూ, దేవదాయశాఖల మధ్య సమన్వయం కారణంగా సామాన్య భక్తులు సైతం తమకు అసౌకర్యం కలిగిందని ఎక్కడా ఫిర్యాదులు రాకపోవడం విశేషం. మూలానక్షత్రంనాడు అన్ని టిక్కెట్ దర్శనాలను ఉచితం చేశారు.

# రతన్ టాటా మృతికి రాష్ట్రపతి , ప్రధాని సంతాపం



### దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయామని నివాళి
### రతన్ మృతికి రాహుల్ గాంధీ సంతాపం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా కన్నుమూశారు. వయోసంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ముంబైలోని బ్రీచ్ క్యాండీ దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళి అర్పిస్తూ గురువారాన్ని సంతాప దినంగా ప్రకటించింది. అలాగే రతన్ టాటా మృతికి సంతాపం తెలుపుతూ జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ గురువారం సంతాప దినం ప్రకటించారు. రతన్ టాటా మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. భారత్ ఒక దిగ్గజ పారిశ్రామికవేత్తను కోల్పోయిందన్నారు. ఆయన చేసిన సేవలు ప్రపంచంలోని ఎందరికో స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా ఆమె కొనియాడారు.రతన్ టాటా మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. రతన్ టాటా దూరదృష్టి ఉన్న వ్యాపార వేత్త అని మోడీ కొనియాడారు. ప్రతిష్టాత్మక వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వం అందించారని, మెరుగైన సమాజం కోసం ఆయన కృషి చేశారన్నారు. వ్యాపారం, దాతృత్వంలో రతన్ టాటా శాశ్వత ముద్ర వేశారని ఎఐసిసి అగ్రనేత రాహుల్ ప్రశంసించారు. పారిశ్రామికవేత్త, గొప్ప మానవతావాదిని భారత్ కోల్పోయిందని బాధను వ్యక్తం చేశారు. రతన్ టాటా నిష్క్రమణ పారిశ్రామికరంగానికి, దేశానికి తీరనిలోటు అని అన్నారు. నిబద్ధత, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు.

# రతన్ టాటాకు చంద్రబాబు నివాళి

## ఎపి కేబినేట్ ఘనంగా నివాళి



**ముంబై/అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు ఎపి సిఎం చంద్రబాబు నివాళి అర్పించారు. దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషన్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ చైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రత్యేక విమానంలో ముంబై వచ్చిన బాబు నేరుగా టాటా భౌతిక కాయం సందర్శించి నివాళి అర్పించారు. అంతకు ముందు సచివాలయలంఓ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ ముగిసింది. అజెండా అంశాలపై చర్చను క్యాబినెట్ వాయిదా వేసింది. రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించింది. భేటీకి ముందు ఆయన చిత్రపటం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రులు నివాళి అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ముంబయికి బయలుదేరారు. రతన్ టాటా పార్థివ దేహానికి వారు నివాళులర్పించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొందరు మాత్రమే తమ అడుగుజాడలు వెళుతూ వెళుతూ ఈ భూమిపై వదిలి వెళతారని, తమ దూరదృష్టి, సమగ్రతలతో రతన్ టాటా అదే చేశారని అన్నారు. మనం కేవలం ఒక గొప్ప వ్యాపారవేత్తనే కాదు గొప్ప మానవతావాదిని కోల్పోయామని, కేవలం పారిశ్రామిక వారసత్వంలోనే కాకుండా ఆయన అందరి హృదయాలను స్పృశించి వెళ్ళారన్నారు. ఆయన పారిశ్రామిక రంగానికి చేసిన సేవ, జాతి నిర్మాణం లోనూ, పరోపకారి గుణంలోనూ తరతారాలలో మార్పును తెచ్చిందని కొనియాడారు. ఆయన గొప్ప వారసత్వాన్ని మనకు వదిలి వెళ్ళారని, టాటా గ్రూప్‌కు, ఆయనను ప్రేమించేవారికి బాధా తప్త హృదయంతో సంతాపం తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు సామాజిక మాద్యమం ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని మంత్రి లోకేష్ అన్నారు. దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమని అన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరని, మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటాదని, నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకు మరణం లేదని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారని అన్నారు.

### రతన్‌కు భారత రత్న ఇవ్వాలంటూ విస్తృత డిమాండ్

ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటాకు 2008లోనే పద్మవిభూషణ్ పురస్కారం దక్కింది. కానీ, దేశం గర్వించే రతన్ టాటాకు 'భారత రత్న' పురస్కారం ఇస్తే బాగుండేదని గతంలో ప్రముఖులతో సహా సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున డిమాండ్లూ వచ్చాయి. అయితే, రతన్ టాటా మాత్రం అలాంటివాటిని ఎప్పుడూ ప్రోత్సహించలేదు. సంపన్న కుటుంబంలో పుట్టినా సామాన్య జీవితం గడిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలుడైన రతన్ టాటా ఏనాడూ కుబేరులతో కలిసి కనిపించక పోవడం గమనార్హం. పురస్కారాలు, పదవులు కంటే 'దేశమే ముందు' అనే సిద్ధాంతాన్ని ఆచరించారు. దీంతో 'భారతరత్న' ఇవ్వాలని సోషల్ మీడియాలో జరిగిన ప్రచారాన్ని వెంటనే ఆపేయాలని మూడేళ్ల కిందట ఓ పోస్టులో విజ్ఞప్తి చేశారు. ఆ వ్యాఖ్యలు ఇప్పుడు మళ్లీ వైరల్‌గా మారాయి. భారతీయుడిగా పుట్టడమే తాను చేసుకున్న అదృష్టంగా భావిస్తానని.. దేశ అభివృద్ధిలో, సంపద పెరగడంలో తనవంతు సహకారం అందించినందుకు సంతోషంగా ఉందని రతన్ టాటా పేర్కొన్నారు.



## తిరుమలలో బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

### సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వామి

**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు, చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్య, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయని నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మలయప్పస్వామి వారు చందప్రభ వాహనంపై విహరించి భక్తకులకు అభయమివ్వనున్నారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది.

## ఇద్దరు బిజెపి నేతల నగ్న వీడియోలు

### వీడియో వ్యవహారంపై బిజెపి విచారణ

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** గుంటూరు జిల్లాలలో ఇద్దరు బిజెపి నేతల నగ్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బిజెపి పార్టీకి చెందిన మహిళతో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీడియో కాల్ మాట్లాడుతూ నగ్నంగా కనిపించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియో బయటకు రావడంతో బిజెపి నాయకత్వం అప్రమత్తమైంది. వీడియో వ్యవహారంపై విచారణ చేసి తమకు నివేదిక ఇవ్వాలని పార్టీ పెద్దలు ఒక నాయకుడికి అప్పగించినట్టు సమాచారం. గుంటూరు పార్టీ జిల్లా ముఖ్య నాయకుడి వీడియో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. రెండు వీడియోలు బిజెపి నేతలవి బయటకు రావడంతో బిజెపి ఉలిక్కిపడింది. రెండు వీడియోలు సోషల్ మీడియాలో రావడం వెనుక ఆ పార్టీ నేతల హస్తం ఉన్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. 2022వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురం వైఎస్ఆర్ సిపి ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన విషయం తెలిసిందే. అప్పట్లో అది ఫేక్ వీడియో అని పోలీసుల విచారణలో తేలింది.

## నోబెట్ సాహిత్యం విజేత

### దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్

**స్టాక్‌హోం,(క్రైమ్ మిర్రర్):** దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్‌ను సాహిత్యంలో నోబెల్ బహుమతి వరించింది. గత మూడు రోజులుగా సైన్స్ విభాగాల్లో బహుమతులు ప్రకటిస్తున్న నోబెల్ బృందం వరుసగా గురువారం సాహిత్యంలో ఈ అవార్డును ప్రకటించింది. చారిత్రక గాయాలను ఎదుర్కొంటూ, మానవ జీవితంలోని దుర్బలత్వాన్ని బట్టబయలు చేసే హృద్యమైన కవిత్వానికి నోబెల్ బహుమతి లభించింది. కాగా, దక్షిణ కొరియా రచయిత నోబెల్ బహుమతికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. 53 ఏళ్ల హాన్ కాంగ్ 1993లో 'లిటరేచర్ అండ్ సొసైటీ' అనే మ్యాగజైన్‌లో అనేక కవితలను ప్రచురించడం ద్వారా తన వృత్తిని ప్రారంభించింది. 1995లో 'లవ్ ఆఫ్ యెయోసు' అనే చిన్న కథా సంకలనంతో ఆమె గద్య ప్రవేశం జరిగింది, ఆ తర్వాత అనేక ఇతర గద్య రచనలు, నవలలు మరియు చిన్న కథలు రెండూ వచ్చాయి. 2016లో 'ది వెజిటేరియన్' అన్న నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు. మాంసాహారం మానేయాలని మహిళ తీసుకున్న నిర్ణయం వల్ల కలిగిన వినాశకరమైన పరిణామాలను ఈ నవల వివరిస్తుంది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని 1901 నుండి ప్రదానం చేస్తున్నారు, సంవత్సరాలుగా 120 మంది గ్రహీతలతో. మొత్తం 116 సార్లు అవార్డు అందించబడింది, వారిలో 103 మంది పురుషులకు మరియు 17 మంది మహిళలకు మాత్రమే ఉన్నారు ? ఇది బహుమతి చరిత్రలో కొనసాగిన అద్భుతమైన లింగ అసమానత.అమెరికన్లు విక్టర్ అంబ్రోస్ మరియు గ్యారీ రువ్కున్ అక్టోబర్ 7న మెడిసిన్ బహుమతిని గెలుచుకోవడంతో నోబెల్ ప్రకటనలు ప్రారంభమయ్యాయి. జాన్ హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ హింటన్ మంగళవారం ఫిజిక్స్ నోబెల్ గెలుచుకున్నారు. బుధవారం, నవల ప్రోటీన్‌లను డీకోడ్ చేయడానికి మరియు రూపకల్పన చేయడానికి శక్తివంతమైన పద్ధతులను కనుగొన్న ముగ్గురు శాస్త్రవేత్తలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. నోబెల్ శాంతి బహుమతిని రేపు ప్రకటించనున్నారు.

## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోన్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్- ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.